క్లుప్తంగా

నేడు పట్టభద్రుల సమావేశం

మహబూబాబాద్రూరల్: ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పట్టభద్రుల సమావేశం మంగళవారం నిర్వహిస్తున్నామని అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య సోమవారం తెలిపారు. ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ క్యాంపు కార్యాలయానికి మున్సిపాలిటీ పరిధిలోని 36వార్డులకు చెందిన పట్టభద్రులు సాయంత్రం 3 గంటలకు రావాలని ఆయన పేర్కొన్నారు.

ఆలయ ప్రారంభోత్సవం



డోర్నకల్: డోర్నకల్లో సోమవారం జైన మందిర ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆదినాథ్ భగవాన్, పారస్ భగవాన్, మహవీర్ భగవాన్తో పాటు మిగతా తీర్థంకురుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ధ్వజస్తంభంతోపాటు శిఖరాలు, జెండాను ఆవిష్కరించారు. అనంతరం జైనులు పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు, పురుషులు రాజస్థానీ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ పాటలు, నృత్యాలతో అలరించారు.

అర్హులకు కేటాయించాలి



మరిపెడ రూరల్: మండలంలోని ఎల్లంపేట గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇంటి నిర్మాణాలను పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని అదే గ్రామానికి చెందిన గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ సైదులుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు కొండం దశరథ, వంశీకృష్ణ, మనోజ్, వెంకన్న, ఐ.బిక్షపతి, ఎస్.బిక్షపతి, అనిల్, మధు తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలు సక్రమంగా చేపట్టాలి

నర్సింహులపేట: గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులను తనిఖీ బృందం సక్రమంగా తనిఖీలు చేయాలని ఎంపీడీఓ భారతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు, తనిఖీ బృందం సభ్యులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అక్టోబర్ 2021 నుంచి మార్చి 2023 వరకు సుమారుగా రూ.7కోట్లతో జరిగిన వివిధ పనులకు గ్రామాల్లో తనిఖీ బృందం సభ్యులు, డీఆర్పీలు సక్రమంగా పని చేయాలన్నారు. బృందం సభ్యులకు స్థానిక అధికారులు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఆర్పీ నర్సయ్య, ఏపీఓ భూపాల్రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

దంతాలపల్లి: రాష్ట్రంలో వివిధ గ్రామపంచాయితీలలో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని భారతకార్మిక సంఘల సమైక్య (ఐఎఫ్టీయూ) జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం వివిధ కారణాలతో వేతనాలు ఇవ్వలేదన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ఈనెల 28న వనపర్తి జిల్లాలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో యాకయ్య, ప్రవీణ్, సైదు, పరమేష్, మురళి పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్తో పూరిల్లు దగ్ధం

కొత్తగూడ: విద్యుత్ షార్ట్సర్క్యూట్తో పూరిల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని కిష్టాపురంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బంగారి సమ్మయ్య-యశోద దంపతులు పనిపై బయటకు వెళ్లారు. విద్యుత్ రెండు, మూడు సార్లు ట్రిప్ కావడంతో ఇంట్లో వైర్లు అంటుకుని ఇంటికి నిప్పు అంటుకుంది. ఇంట్లో సామగ్రి అగ్నికి ఆహుతి అయింది. సుమారు రూ.4లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధిత విలపిస్తూ తెలిపారు.

మహబూబాబాద్ రూరల్: శివాలయంలో పూజలో పాల్గొన్న భక్తులు



కురవి: మోటార్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న రామభక్తులు



తొర్రూరు: స్క్రీన్పై కార్యక్రమాన్ని వీక్షిస్తున్న భక్తులు



తొర్రూరు రూరల్: మడూరులో పూజలో పాల్గొన్న మాజీ మంత్రి దయాకర్రావు





గూడూరులో..

అంతా రామమయం

పల్లె, పట్నం, ఊరు, వాడ అంతా రామమయం అయింది. సోమవారం అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారామ, ఆంజనేయస్వామి ఆలయాల్లో రాములోరి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ప్రధానంగా ఆయా గ్రామాల్లోని ఆలయాల వద్ద బాలరాముడి విగ్రహాలను ఏర్పాటు చేసి గ్రామాల ప్రజాప్రతినిధులు, పెద్దల సమక్షంలో ప్రత్యేక పూజలు చేశారు.రామభక్తులు మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం ఇళ్లల్లో దీపాలను వెలిగించారు.

\- సాక్షి నెట్వర్క్



గంగారం: సూర్యను పూర్ణకుంభంతో ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ సైపా సురేష్



మహబూబాబాద్ రూరల్: అన్నదానం ప్రారంభిస్తున్న ట్రెయినీ ఐపీఎస్ చేతన్ నితిన్



మహబూబాబాద్ రూరల్: పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులు



మానుకోటలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు



పెద్దవంగర: చిట్యాల రామాలయంలో..



కేసముద్రం: విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు



డోర్నకల్: దీపాలు వెలిగిస్తున్న మహిళలు



డోర్నకల్లో శ్రీరాముడి శోభాయాత్ర..



మహబూబాబాద్ రూరల్: యూత్ ఆధ్వర్యంలో ర్యాలీ..



కొత్తగూడ: వేలుబెల్లి రామాలయంలో..



కురవి: సీరోలు మండలం కాంపల్లిలో..



దంతాలపల్లి: రేపోని గ్రామంలో భక్తుల భజనలు



గార్ల: బాలరాముడి వేషధారణలో చిన్నారి

చెంచు జాతుల జీవనంపై అధ్యయనం

పెద్దవంగర: చెంచు జాతుల జీవన స్థితిగతులపై మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అధ్యయనం చేపట్టాడు. పాఠశాల్లో హిందీ సబ్జెక్టును బోధిస్తున్న ఎండి షౌకత్ అలీ ఏడో తరగతి పాఠ్యాంశంలో భాగంగా సోమవారం భిక్షాటన చేసుకునేందుకు పెద్దవంగరకు వచ్చిన చెంచులకు వద్దకు విద్యార్థులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. విద్యార్థులకు వారి జీవన విధానం, కట్టుబాట్లు, ఆహారపు అలవాట్లు గురించి వారిని అడిగి విద్యార్థులకు వివరించారు. విభిన్న జాతులు, అనేక కులాలు, శ్రేణులు, సామాజిక నేపథ్యాలు, సాంస్కృతిక విషయాలను అధ్యాయనం చేసి విద్యార్థులకు తెలియజేస్తున్నట్లు ఉపాధ్యాయుడు పేర్కొన్నాడు.



విద్యార్థులకు వివరిస్తున్న ఉపాధ్యాయులు

భిక్షాటనే మా ప్రధాన వృత్తి అని మాతరంతో వృత్తికి స్వస్తి చెబుతున్నామని, మా పిల్లలు విద్యలో రాణిస్తున్నారని చెంచు కుటుంబ సభ్యులు రాములు, గోపాల్ తెలిపారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి



మాట్లాడుతున్న జగ్గన్న

నెహ్రూసెంటర్: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి చట్టం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో సోమవారం రైతు సంఘాల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్కేఎం నాయకులు మాట్లాడుతూ.. రైతు వ్యతిరేక నల్లచట్టాలను రద్దు చేస్తామని ప్రకటించిన మోదీ ప్రభుత్వం అమలులో విఫలమైందన్నారు. ఈనెల 26వ తేదీన జాతీయ కమిటీ పిలుపులో భాగంగా భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో ముల్కూరు జగ్గన్న, సనప పొమ్మన్న, జి.సక్రు, మేక వీరన్న, ఉమ్మగాని సత్యం, గుజ్జు దేవేందర్, ఎస్కె బాబన్న, వీరన్న, వెంకన్న పాల్గొన్నారు.

ఆస్పత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలి

గార్ల: గార్ల సీహెచ్సీ ఆస్పత్రిని సోమవారం మహదేవపూర్ సీహెచ్సీ వైద్యబృందం సందర్శించారు. ఈసందర్భంగా ఆస్పత్రిలోని ఆపరేషన్ థియేటర్, ఎమర్జెన్సీ వార్డు, కాన్పుల గది, ఆక్సిజన్ ప్లాంటు, ఓపీ గది, రికార్డులను వైద్యబృందం పరిశీలించారు. ఆస్పత్రిలోని పరిసర ప్రాంతాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలని సూచించారు. కార్యక్రమంలో మహదేవపూర్ కాయకల్ప బృందం డాక్టర్లు భానుప్రకాష్, డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ వెంకట్రాములు, గార్ల సీహెచ్సీ సూపరింటెండెంట్



ఆస్పత్రిని సందర్శిస్తున్న కాయకల్ప వైద్యులు

డాక్టర్ చింత రమేష్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ హనుమంతరావు, స్టాఫ్నర్సులు రమ, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

చికిత్స పొందుతున్న రైతు మృతి



చంద్రయ్య (ఫైల్)

నెల్లికుదురు: పురుగుల మందు తాగి ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని మధనతుర్తి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై కె.క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మధనతుర్తి గ్రామానికి చెందిన వడకపురం చంద్రయ్య (56) గ్రామ పరిధిలో వారికి ఉన్న 5ఎకరాల వ్యవసాయ భూమిలో నీటి సౌకర్యం లేక పంటలు పండడం లేదు. దీంతో మూడేళ్ల క్రితం అప్పులు తెచ్చి 5బోరు బావులు తవ్వించినా ఒక్కటి కూడ పడలేదన్నారు. సాగు చేసిన మిరప పంటతోపాటు ఇతర పంటలకు తెగులు సోకి పెట్టుబడి కూడ రాలేదు. దీంతో తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక మనస్థాపానికి గురైన చంద్రయ్య ఈనెల 19న సాయంత్రం వ్యవసాయ భూమి వద్ద పురుగుల మందు తాగి ఇంటికి వచ్చినట్లు తెలిపారు. వాంతులు చేసుకుంటుండగా ఏంటని అడిగితే పురుగుల మందు తాగినట్లు తెలిపాడు. చికిత్స నిమిత్తం మహబూబాబాద్లోని ఓ ప్రవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలుపడంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చంద్రయ్య ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుమారుడు నరేష్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మరో ఘటనలో..

గార్ల: రైల్వేగేటు సమీపంలోని మోరీపై కూర్చొని ప్రమాదవశాత్తు జారిపడిన ఓ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందిన సంఘటన పుల్లూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై నిమ్మతోట జీనత్కుమార్ కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందిన చిలుకూరి చంద్రయ్య(41) ఈనెల 1వ తేదీన పుల్లూరు రైల్వేగేటు సమీపంలో గల మోరీపై కూర్చొని ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో ఖమ్మం మమత ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతుడి కుమారుడు రామ్చరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

దాడికి పాల్పడిన ముగ్గురి అరెస్టు

నెల్లికుదురు: దాడికి పాల్పడిన ముగ్గురుని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై కె.క్రాంతికిరణ్ తెలిపారు. సోమవారం విలేకరులతో ఎస్సై మాట్లాడుతూ.. మండలంలోని బంజర గ్రామానికి చెందిన బానోతు క్రాంతికుమార్ ఈనెల 19న కూలి డబ్బులు అడిగినందుకు అదే తండాకు చెందిన బానోతు నెహ్రూ, వాంకుడోతు యాకూబ్, గుగులోతు సతీష్లు క్రాంతికుమార్ పై దాడి చేసి కత్తితో హత్యా ప్రయత్నం చేసినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నాడు.

హనుమంతుడి విగ్రహం ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన 16అడుగుల పంచముఖ హనుమంతుడి విగ్రహ ఆవిష్కరణ వేడుకలు సోమవారం కనులపండువగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఎమెల్యే మురళీనాయక్, ఉమా దంపతులు హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూపటి వినయ్ పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

మరిపెడ: మరిపెడలోని సీతారాంపురం పాఠశాలను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. కనీస వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా పాఠశాలకు కావల్సిన వసతులు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, దస్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు. కాగా మండల పీఆర్టీయూ డైరీని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. రమేష్రెడ్డి, లింగాల మహేష్గౌడ్, బయగాని రామ్మోహన్, సునిల్కుమార్, తునగర్ రవిందర్, భూమా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

సంక్షిప్త సమాచారం

దరఖాస్తు చేసుకోవాలి

డోర్నకల్: డోర్నకల్ మోడల్ స్కూల్లో 6వ తరగతితోపాటు మిగతా తరగతులలో ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణభాను కోరారు. సోమవారం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు వెబ్సైట్ ద్వారా ఫిబ్రవరి 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 6వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 7వ తేదీ ఉదయం, 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం నిర్వహించున్నట్లు తెలిపారు.

యాత్రను అడ్డుకోవడం సిగ్గుచేటు

తొర్రూరు: అసోంలో రాహుల్గాంధీ చేపట్టిన జోడో యాత్రను అడ్డుకునేందుకు బీజేపీ యత్నించడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. అసోంలోని ఆలయాన్ని సందర్శించేందుకు వెళ్లిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సోమవారం రాత్రి డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, మేకల కుమార్, నర్కుటి గజానంద్, తూనం రోజా, పింగిళి ఉష పాల్గొన్నారు.

శివాలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

కురవి: మండలంలోని కందికొండ గ్రామంలోని శివాయలంలో, ఆంజనేయస్వామి ఆలయాల్లో డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు ప్రసాద్శర్మ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిచ్చిరెడ్డి, రవినాయక్, యతిరాజ్, మాదయ్య, నర్సయ్య, సురేష్, పాల్గొన్నారు.

స్వయం పాలన దినోత్సవం

తొర్రూరు రూరల్: మండలంలోని అరిపిరాల గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్రావు, ఉపాధ్యాయులు రవి, సుధాకారాచారి, మధుకర్, రాజేశ్వర్, కుమార్, సంపత్కుమార్, శంకర్, ప్రకాష్, మహేందర్ పాల్గొన్నారు.

27న గ్రంథాలయ సర్వసభ్య సమావేశం

మహబూబాబాద్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఈనెల 27న ఉదయం 11.30 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు గ్రంథాలయ సెక్రటరీ తుర్పాటి శ్రీలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరుకావాలని కోరారు.

బహుమతుల ప్రదానం

మరిపెడ రూరల్: ఇటీవల సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మరిపెడ మండలం వీరారంలో గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో యువకుల మధ్య కబడ్డీ క్రీడలు నిర్వహించారు. సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కిషోర్ రావు, వెంకన్న, మునేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తగిన పరిహారం అందించాలి

కేసముద్రం: గ్రీన్ఫీల్డ్ హైవేతో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం అందించాలంటూ మండలంలోని కోరుకొండపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో దాసరి యాకయ్య, ఎనల్ల వెంకన్న, సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బోర్వెల్ ప్రారంభం

గంగారం: గంగారం మండలంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో ఎంపీపీ నిధుల నుంచి మంజూరైన బోర్వెల్ను సోమవారం కాంగ్రెస్ యూత్ నాయకుడు ధనసరి సూర్య ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ సరోజన, జెడ్పీటీసీ, సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ పరీక్ష

కురవి: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో సోమవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలో 8,9,10 విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎండి వాహిద్, చెకుముకి జిల్లా కన్వీనర్ వెంపటి విజయ్రాజ్, ఉపాధ్యాయులు శ్రీధర్, లక్ష్మయ్య, నరసింహాచారి, వెంకన్న, రవీందర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

చిన్నారులకు వేషధారణ పోటీలు



మహబూబాబాద్ రూరల్: బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సంయుక్తంగా చిన్నారులకు వేషధారణ పోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతులు అందజేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ కే.వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. ఉదయం 11గంటలకు ఎంపీపీ భూక్య మౌనిక అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ప్రారంభం అవుతుందని ఎంపీటీసీలు అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

వేం నరేందర్రెడ్డిని కలిసిన నాయకులు





గూడూరు/పెద్దవంగర: జిల్లాకు చెందిన రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షుడు వేం నరేందర్రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమితులైనందున గూడూరు పీఏసీఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు ఎండి.యాకూపాషా, వేం శ్రీనివాస్రెడ్డి, పెద్దవంగర నుంచి మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, తొర్రూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హనుమాండ్ల నరేందర్ రెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.